# బుట్ట బొమ్మలు

బుట్టలు తయారుచేయు వెదురుబద్దలతో బుట్టల ఆకారంతో తయారుచేయబడిన బొమ్మలు బుట్టబొమ్మలు. నృత్యకారుడు బొమ్మలోపల దూరి చూచుటకు వీలుగా ఏర్పరచబడిన ఖాళీలలో నుండి చూచుచు నృత్యం చేయును. వెదురు కర్రలతో చేయబడిన బొమ్మలగుటవలన నృత్యకారునకు మ్రోయుటకు సులభంగా ఉంటాయి. డప్పధ్వనులకు అనుగుణంగా నృత్యకారుడు నృత్యం చేస్తాడు.



శ్రీరాములవారు, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ కృష్ణుడు మరియు సత్యభామ మొదలగు రూపాలతో బొమ్మలతో లోపల నుండి నృత్యం చేయు కళాకారుల ప్రదర్శన ఎంతో ఆకర్షనీయంగా ఉండి అందరినీ ఆకొట్టుకొంటాయి. అమ్మవారి జాతరలలో దేవుళ్ల ఊరేగింపులు, ఉత్సవాల సమయంలో బుట్ట బొమ్మల ఆట ఏర్పాటు చేస్తారు.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో ఈ కళకు ఆదరణ లభిస్తోంది. మిగిలిన జిల్లాలలో కూడా ఈ కళ వ్యాప్తి చెందుచున్నది.